## డా.బి.ఆర్.అంబెద్కర్ –ఒక విశ్వమానవతావాది ( విశ్వమానవతాపొరుడు)

ద్రావిడవిశ్వవిద్యాలయంలో డా.బి.ఆర్.అంబెద్కర్ 60 వ వర్ధంతి సమావేశం యు.జిసి. యస్. సి.యస్టి సెల్ అధ్వర్యంలో ఈరోజు (07-12-2016) ఉదయం 11..౦౦ గంటలకు జరిగింది. కోఆర్డినేటర్ ఆచార్య.యస్.పెంచలయ్య గారు స్వాగతోపాన్యాసం చేస్తూ, బి.ఆర్.అంబెద్కర్ జీవితంలో డిసెంటర్ 5 తేదిన జరిగిన సంఘటనలను గుర్తుచేశారు. ఈ సమావేశంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యకులు ఆచార్య ఇ.సత్యనారాయణగారు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, డా.భారతరత్న బి.ఆర్. అంబెద్కర్ ఒక గొప్ప విశ్వవ్యాప్తపొరుడు , గొప్పజ్ఞాని అని అన్నారు. నేడు సమాజంలో కులవివక్షత ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉందన్నారు. ఎంత విద్యావంతుడైనా సత్ప్రవర్తన లేకుంటే అతడు పశువుతో సమానం అన్నారు. విద్యార్థులు అంబెద్కర్ మహాశయుని అడుగు జాడలలో నడుచుకొని దేశాబివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ద్రావిడవిశ్వవిద్యాలయం అతిధి ఆచార్యులు ఆర్.వి ఎస్.సుందరంగారు, పాలకమండలి సభ్యులు ఆచాఅర్య యన్. కనకరత్నంగారు, చరిత్రశాఖ ఆచార్యులు ఇ.హర్షవర్ధన్ గారు, భాసాశాఖ పీఠాధ్యకురాలు ఆచార్య కె.శారద గారు, విద్యార్థులు ప్రసంగించారు. ఈ సమావేశానికి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ,పరిశోధకులు మరియు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.



